క్లుప్తంగా

రేపు శాంతియుత నిరసన ర్యాలీ

కడప కల్చరల్ : జిల్లా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం కడప నగరంలో శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు సంస్థ జిల్లా అధ్యక్షులు నందారపు చెన్నకృష్ణారెడ్డి తెలిపారు. ఇటీవల రాయచోటిలో వీరభద్రస్వామి ఉత్సవ ఊరేగింపుపై జరిగిన దాడికి నిరసనగా ఈ కార్యక్రమం చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఉదయం 9.30 గంటలకు కడప నగరం మృత్యుంజయకుంట శివాలయం నుంచి కలెక్టరేట్ వరకు శాంతియుత నిరసన ర్యాలీ ఉంటుందన్నారు.

ఘనంగా గంగమ్మ జాతర

కడప కల్చరల్ : కడప నగరం పాలెంపల్లెలోని రుకవారిపల్లెలో శనివారం శ్రీ గంగమ్మ తల్లి ఆలయ జాతర ఉత్సవాన్ని స్థానిక భక్తులు వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ పాలెంపల్లె జయభారత్‌రెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. మొక్కుబడులు ఉన్న వారు మేళతాళాలతో వచ్చి అమ్మవారికి కానుకలు చెల్లించి పూజలు చేశారు. చైర్మన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

నేటి సమాజానికి హేతువాద దృక్పథం అవసరం



మాట్లాడుతున్న జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షులు బ్రహ్మారెడ్డి

కడప కల్చరల్ : నేటి సమాజానికి హేతువాద దృక్పథం ఎంతైనా అవసరమని జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షులు బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం సంస్థ జిల్లాశాఖ ఆధ్వర్యంలో సభ్యులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న అశాస్త్రీయ విధానాలు, మూఢ నమ్మకాలు, విశ్వాసాల నేపథ్యంలో జరుగుతున్న కొన్ని విపరీత ఘటనల వల్ల సమాజంలో జరుగుతున్న నష్ట నివారణకు జాతీయ దృక్పథం కావాలన్నారు. నేడు సమాజంలో విలువలు నేర్పడం, ఆధునిక సైన్స్ ప్రయోజనాలను సరైన దృక్పథంతో ఉపయోగించడం అవసరమన్నారు. ముఖ్యంగా బాలలు, యువతకు సైన్స్ పట్ల అవగాహన ఉండాలన్నారు. దాని గురించి తప్పుగా నిర్వచించడం, ప్రచారం చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. జేవీవీ ప్రజలకు మంచి ఆరోగ్యం, ఉత్తమ జీవనం, విజ్ఞాన దాయకమైన విద్య ఉండాలని కోరుతోందన్నారు. కార్యక్రమంలో సంస్థ జాతీయ అధ్యక్షులు విశ్వనాథరెడ్డి, ప్రచార కార్యదర్శి సనావుల్లా, డాక్టర్ ఫరూఖ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాలి



అలంఖాన్‌పల్లె శ్మశాన వాటికను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: మురుగు నీటి పారుదల వ్యవస్థ సక్రమంగా లేక అలంఖాన్ పల్లె, దస్తగిరి పేట డ్రైనేజీ నీరంతా శ్మశానంలో నిలుస్తూ జంబు, బురద తో నిండి ఉందని సీపీఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ పేర్కొన్నారు. శనివారం నగరంలోని 49 వ డివిజన్ పరిధిలోని ఆలంఖాన్ పల్లె శ్మశానంలో నిలిచిన మురుగు నీటిని, కంప చెట్ల ను సీపీఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమస్య పై రెండేళ్లుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదన్నారు.

ఘన నివాళి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: నగరంలోని సీపీఐ కార్యాలయంలో కమ్యూనిస్టు యోధుడు జె. వెంకట్రామిరెడ్డి 29వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర మాట్లాడుతూ రైతు కుటుంబంలో జన్మించిన జె.వెంకట్రామిరెడ్డి కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితుడై అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా పోరాటాలు చేశారన్నారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి ఎస్. వెంకట శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి, పి. సుబ్బరాయుడు పాల్గొన్నారు.

బీజేపీ నేతల పరామర్శ

కడప కోటిరెడ్డిసర్కిల్ : రాయచోటి శ్రీ వీరభద్ర స్వామి ఊరేగింపులో జరిగిన ఘర్షణలో అరెస్టు అయి కడప కేంద్ర కారాగారంలో ఉంటున్న వారిని శనివారం బీజేపీ నాయకులు పరామర్శించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ నారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్‌రెడ్డి, ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ శశిభూషణ్‌రెడ్డి, అన్నమయ్య, వైఎస్సార్ జిల్లాల అధ్యక్షులు సాయి లోకేష్, జంగిటి వెంకట సుబ్బారెడ్డితో పాటు బీజేపీ నేతలు రమేష్‌నాయుడు, లక్ష్మీనారాయణరెడ్డి, హరిప్రసాద్, రామకృష్ణారెడ్డి, ప్రవీణ్‌నాయుడు, ఓబులయ్య, పాలెం సురేష్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.



మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఆపస్ నాయకులు



కడప జిల్లా కోర్టులో న్యాయమూర్తులను సన్మానిస్తున్న మహిళా న్యాయవాదులు



మహిళా దినోత్సవ ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్

జయహో... మహిళ

- వేడుకగా మహిళా దినోత్సవం - విశేష సేవలందించిన స్త్రీమూర్తులకు ఘన సన్మానం

కడప అర్బన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను కడప నగర శివార్లలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్) ఓపీ విభాగంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి తినిపించుకుని ఘనంగా సన్మానించుకున్నారు. కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ -1 మాధురీలత, గ్రేడ్ -2 ఇందిరమ్మ, గంగులమ్మ, హెడ్ నర్స్ ప్రిస్కిల్లాతో పాటు ఆప్కాస్ మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు ఉన్నతస్థానంలో నిలిచారు

కడప అర్బన్: సమాజాభివృద్ధికి, దేశాభివృద్ధిలో మహిళలు ఉన్నతస్థానంలో నిలిచి ఎంతో పేరుప్రఖ్యాతులను గడిస్తున్నారని, దీనంతటికీ మన వెన్నంటే వుండే తల్లిదండ్రులు, భర్త, పిల్లల సహకారం ఎంతో ఉంటుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కడపలోని జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు వెంకటేశ్వరరావు, దీనబాబు, ప్రత్యూషకుమారి, ఇతర న్యాయమూర్తులతో పాటు కడప న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు గుర్రప్ప నాయుడు, మహిళా న్యాయవాదులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులను ప్రత్యేకంగా సన్మానించారు.

ఆదర్శనీయురాలు కవియిత్రి మొల్లమాంబ

కడప రూరల్: ఆదర్శనీయురాలు తొలి మహిళా కవియిత్రి మొల్లమాంబ అని జేకే యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఖాదర్‌బాష అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక మొల్లమాంబ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొల్లమాంబ మన జిల్లాలో జన్మించడం మన అదృష్టమన్నారు. ఈ నెల 12వ తేదీన ఆమె జయంతి ఉత్సవాలను యంత్రాంగం ఘనంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

మహిళల హక్కుల కోసం పిడికిలి బిగించాలి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: మహిళల హక్కుల కోసం పిడికిలి బిగించాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని నెహ్రూ పార్కులో రాయలసీమ మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రాయలసీమ మహిళా సంఘం సభ్యులు తస్లీమ్, లక్ష్మీదేవి, చాంద్ బేగం, కరిమున్, పర్వీన్, శోభారాణి, నీలమ్మ, మౌనిక పాల్గొన్నారు.

సీపీఐ (ఎంఎల్) ఆధ్వర్యంలో.....

నగరంలో సీపీఐ (ఎంఎల్)లిబరేషన్ బందెల ఓబయ్య, అఖిల భారత ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు శివలక్ష్మి ఆధ్వర్యంలో'మహిళా నీకు వందనం' కార్యక్రమం నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.....

నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి మాట్లాడుతూ సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని వారికి ప్రత్యేక స్థానం ఉందని ఎల్లవేళలా వారిని గౌరవించాలని కోరారు.

పోస్టర్ విడుదల ....

వక్ఫ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన పెంచడానికి పోస్టర్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. మహిళా దినోత్సవం సందర్భంగా గంగా భవాని పాఠశాల ప్రధాన అధ్యాపకురాలు మేరీ, గాంధీనగర్ హై స్కూల్ హిందీ ఉపాధ్యాయురాలు పుష్పకుమారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు అఫ్జల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆప్‌కీ ఆవాజ్ ఆధ్వర్యంలో......

నగరంలోని ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యాలయంలో ఆప్ కి ఆవాజ్ జిల్లా కార్యదర్శి రిజ్వానా మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు పద్మాను మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించటం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు సుల్తానా రహీమును పాతిమున్నిసా ఫాతిమా మన్సూర్ రజియా పాల్గొన్నారు.

ఆర్తీ ఉమెన్ సెంటర్‌లో...

కడప కల్చరల్ : కడప నగరంలోని ఆర్తీ ఉమెన్ సెంటర్‌లో శనివారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు పలురకాల పోటీలను చేపట్టారు. సంస్థ ప్రతినిధులైన పలువురు మహిళలు ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపారు. ఆర్తీ సంస్థల ఏర్పాటుకు స్ఫూర్తినిచ్చిన ఆర్తీ తల్లి గీతా కృష్ణకుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హోం నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా ఎందరినో ప్రయోజకులుగా మార్చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 34 సంవత్సరాల కిందట దూరమైన తన కుమార్తె ఆర్తీని మీ అందరిలో చూసుకుంటున్నానని ఉద్వేగ భరితంగా మాట్లాడారు.

బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో..

స్థానిక ఓం శాంతినగర్‌లోని బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం జిల్లా కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆంధ్ర, కర్ణాటక సబ్ జోన్ అదనపు ఇన్‌ఛార్జి రాజయోగిని బ్రహ్మకుమారి గీతా బెహన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు గీతా బెహన్ అందరిచేత రాజయోగ ధ్యానం చేయించారు. జిల్లా ప్రజా రవాణాధికారి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ హోం నిర్వాహకులు, ప్రతినిధులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ ప్రతినిధులు అతిథులందరికీ జ్ఞాపికలు అందజేశారు.

మహిళలది కీలకపాత్ర

కడప కార్పొరేషన్: ప్రజారోగ్య, పారిశుద్ధ్య రంగంలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారని నగరపాలక కమిషనర్ మనోజ్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పాత మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా కార్మికులతో కేక్ కట్ చేసి, ఉత్తమ ప్రతిభ చూపిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్ చంద్ర పాల్గొన్నారు.

మహిళా భద్రతపై ప్రత్యేక శ్రద్ధ

కడప సెవెన్‌రోడ్స్ : మహిళల భద్రతపై తమ పోలీసుశాఖ ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని కడప మహిళా విభాగం సబ్‌ఇన్‌స్పెక్టర్ శాంతమ్మ తెలిపారు. ఎస్ ఏక్యూ టెక్నాలజీస్, ట్రావెల్ మానియాక్, జేసీఐ సంయుక్తాధ్వర్యంలో శనివారం కడప నగరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఐ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రభుత్వం పలు చట్టాలు అమలు చేస్తోందన్నారు. అయేషా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హసీన మాట్లాడుతూ మహిళా సాధికారత గురించి వివరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు షేక్ అమీర్ బాష, డీఎస్ సుబ్క్ తాహిన్, సుహైల్, డాక్టర్ ప్రేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ట్రెజరీ కార్యాలయంలో..

కలెక్టరేట్ ఆవరణలోని జిల్లా ఖజానా కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్పోర్ట్స్, గేమ్స్‌లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ట్రెజరీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోవిందు రవికుమార్, ఖజానా శాఖ ఉప సంచాలకులు ఎంఎస్ వెంకటేశ్వర్లు, ట్రెజరీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభుదాస్, కార్యదర్శి కేవీ సురేష్ పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేయాలి

కడప రూరల్: ప్రభుత్వాలు మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెండ్ గోవిందు నాగరాజు అన్నారు. శనివారం స్థానిక జిల్లా కార్యాలయంలో ప్రపంచ మహిళా దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా కడప మున్సిపల్ కార్పొరేషన్‌లో మహిళా శానిటైజర్ వర్కర్స్‌గా పని చేస్తున్న వారిని ఘనంగా సన్మానించారు. జయశ్రీ, సుధాకర్, త్రివిక్రమరావు తదితరుల పాల్గొన్నారు.

- అఖిల భారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర అధ్యక్షురాలు కోటపాటి సుబ్బమ్మ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు.

ఈ సందర్భంగా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణను ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు అరుణకుమారి, హరిత, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

మహిళలు శక్తిమంతులుగా ఎదగాలి

కడప ఎడ్యుకేషన్: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ శక్తిమంతులుగా ఎదగాలని ప్రముఖ న్యాయవాది జయశ్రీ, ప్రధానోపాధ్యాయురాలు అపర్ణ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కడప వివేకానంద మహిళా డిగ్రీ కళాశాలలో యూటీఎఫ్ కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు సుజాతరాణి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రూతు ఆరోగ్య మేరీ, కృష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపీనాథ్, శివశంకర్ రెడ్డి , ప్రధానోపాధ్యాయురాలు భాగ్యవతి, వీణా పల్లవి, మేరీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఆపస్ కార్యాలయంలో...

కడపలోని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్)ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆ సంఘం అధ్యక్షుడు శెట్టిం చెన్నయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజనేయప్రసాద్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ఆపస్ సంఘం కోసం, సమాజం కోసం కృషి చేసి ఇటీవల పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులను సన్మానించుకోవడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండారెడ్డి, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, నాగరాజు పాల్గొన్నారు.

కేఎస్‌ఆర్‌ఎం కళాశాలలో...

కడప నగర శివార్లలోని కేఎస్‌ఆర్‌ఎం ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడప ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కళాశాల కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కేఎస్‌ఆర్‌ఎం ప్రిన్సిపాల్ వీఎస్ఎస్ మూర్తి, కేఎల్‌ఎం ప్రిన్సిపాల్ రత్నమ్మ, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద్‌లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

కడప కోటి రెడ్డి సర్కిల్ : మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆర్టీసీ ఆర్‌ఎం పి.గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆర్‌ఎం కార్యాలయంలో డిప్యూటీ సీటీఎం గజలక్ష్మి ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులకు ప్రశంసా పత్రం, నగదు పురస్కారాలతో సత్కరించారు.

- జిల్లా రెవెన్యూ భవనంలో ఏపీఆర్ యస్ఏ, ఏపీజేఏసీ అమరావతి సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ఉద్యోగినులు సమర్థవంతంగా విధులు ఎలా నిర్వహించాలో మేరి విజయ కుమారి చర్చించారు.
- నెహ్రూ యువ కేంద్రం సహకారంతో జేబీవీఎస్ ది ప్రిజర్వర్ సేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద మహిళా డిగ్రీ కళాశాలలో మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైవీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర పద్మ మహిళల హక్కులు గురించి వివరించారు.
- నగరంలోని ఎంప్లాయీస్ యూనియన్ ఆఫీస్‌లో జిల్లా అధ్యక్షురాలు భారతి అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ మేరి విజయకుమారి, కో చైర్మన్ ఏఎస్ దేవి, సెక్రటరీ అనురాధ, కోశాధికారి కమల హాజరయ్యారు.
- కడప ద్వారక నగర్‌లోని టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఇంట్లో ఏపీపీటీడీ కార్మిక పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరైన ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవితలను ఘనంగా సత్కరించారు.
- నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ప్రతినిధులు ఎన్ సుబ్బరామిరెడ్డి, కళ్యాణిలు మాట్లాడారు.



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయవాది జయశ్రీ



రిమ్స్‌లో మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మహిళా అధికారులు, వైద్య సిబ్బంది



జిల్లా స్కౌట్‌లో సేవలందించిన మహిళలను సన్మానిస్తున్న స్కౌట్ సిబ్బంది



మాట్లాడుతున్న ఆర్టీసీ ఆర్‌ఎం గోపాల్‌రెడ్డి



మహిళా దినోత్సవ కేక్‌ను కట్ చేస్తున్న మేరి విజయకుమారి, మహిళలు



వైవీయూ రిజిస్ట్రార్ పుత్తా పద్మను సన్మానిస్తున్న కళాశాల అధ్యాపకులు



మాట్లాడుతున్న నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ప్రతినిధులు



వివిధ రంగాల్లో సేలందించిన మహిళలను సన్మానిస్తున్న అతిథులు

కడప వాసికి రైల్వే అవార్డు

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప నగరం ఓం శాంతినగర్‌లో నివసిస్తున్న రజిత రైల్వే అవుట్ స్టాండింగ్ అవార్డు తీసుకున్నారు. కడప రైల్వేశాఖలో టీటీఐగా పనిచేస్తున్న రజితకు ఢిల్లీలోని రైల్వే బోర్డు చైర్మన్ సతీష్‌కుమార్ చేతుల మీదుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శనివారం సాయంత్రం ఢిల్లీలో ఈ అవార్డును అందజేశారు.



అవార్డు అందుకుంటున్న రజిత



కేక్ కట్ చేస్తున్న ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి



మహిళలను సన్మానిస్తున్న ఆప్‌కీ ఆవాజ్ నాయకులు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న గీతా కృష్ణకుమార్



అతిథి గోపాల్‌రెడ్డికి సందేశ పత్రం అందజేస్తున్న గీతా



మహిళా కార్మికులతో కేక్ కట్ చేయిస్తున్న కమిషనర్ మనోజ్‌రెడ్డి



మాట్లాడుతున్న ఖజానా శాఖ ఉప సంచాలకులు ఎంఎస్ వెంకటేశ్వర్లు



మహిళా దినోత్సవంలో పాల్గొన్న ఎస్ఐ శాంతమ్మ, ఇతర మహిళా ప్రముఖులు



మహిళా సన్మాన గ్రహీతలతో బీసీ సంక్షేమ సంఘం నేతలు



కేక్ కట్ చేస్తున్న మహిళా సమితి నేతలు

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

కడప అర్బన్: సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర చాలా కీలకమని జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన వేడుకలకు ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్పీ మాట్లాడుతూ మనిషి పుట్టినప్పటి నుండి చనిపోయేవరకూ జీవితంలో స్త్రీ పాత్ర వెలకట్టలేనిదన్నారు. తనకు జన్మనిచ్చిన మాతృమూర్తి, 15 సంవత్సరాలుగా తన విధినిర్వహణ లో ఎంతో సహకారమందిస్తున్న తన సతీమణి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

– అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు మాట్లాడుతూ మహిళ ఒక లీడర్ గా కుటుంబానికి పెద్దగా వ్యవహరించడం అభినందనీయమన్నారు. పిల్లల సంరక్షణ, విద్య, వారి పురోభివృద్ధికి తల్లిగా ఆమె కృషి వెలకట్టలేనిదన్నారు. కార్యక్రమంలో భాగంగా విశిష్ట సేవలందించిన మహిళా అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలను అందచేశారు.

– ప్రభుత్వ డెంటల్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోత్స్న, వైవీయూ ప్రొఫెసర్ మమతా కుమారి, ట్రైనీ డీఎస్పీ భవాని, మహిళా ఎస్ఐ లక్ష్మి దేవి లను, పోలీస్ కార్యాలయ సిబ్బందిని సన్మానించారు.



మహిళా అధికారులను సన్మానిస్తున్న జిల్లా ఎస్పీ ఈజి అశోక్‌కుమార్

కోటిరెడ్డి సర్కిల్ నుంచి మహిళా సాధికారత ర్యాలీ..

వేడుకల్లో భాగంగా స్థానిక కోటిరెడ్డి సర్కిల్ నుంచి మహిళా సాధికారత ర్యాలీ ప్రారంభమై ఎన్టీఆర్ సర్కిల్, సెవెన్‌రోడ్స్, ఓల్డ్ రిమ్స్ మీదుగా 'పెన్నార్' పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌కు చేరుకుంది. ర్యాలీలో భారీగా నగరంలోని పోలీస్ సిబ్బంది, వివిధ రంగాల్లోని మహిళలు, మహిళా పోలీసులు, పోలీస్ అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్.అదనపు ఎస్పీ బి. రమణయ్య, ప్రొద్దుటూరు డీఎస్పీ భావన, ఏఆర్ డీఎస్పీ కె.శ్రీనివాసరావు, కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, మహిళా పీఎస్ డీఎస్పీ రమాకాంత్, ట్రైనీ డీఎస్పీ భవాని, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ దారెడ్డి భాస్కర్‌రెడ్డి, డీపీఓ ఏ.ఓ జ్యోతి, ఆర్ఐలు టైటస్, ఆనంద్, వీరేష్,శ్రీశైలరెడ్డి, శివరాముడు, ఆర్ఎస్ఐలు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, మహిళా పోలీస్ సిబ్బంది, మహిళా హోంగార్డులు పాల్గొన్నారు.